RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 392 | 03 బుధవారం జూన్ 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా

# మార్చడమే లక్ష్యం

### : సీఎం రేవంత్ రెడ్డి



ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన కల అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటే మార్గమని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా నిలబెట్టాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. దీనికి ప్రజల అండదండలు, సహకారం కావాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో ఈ లక్ష్యాన్ని చేరుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల్లో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఆయన, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎం జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ండున్నరేళ్లలో అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌పై అభిమానం చూపారని సీఎం రేవంత్ తెలిపారు. ఈ ఆదరణ తమ ప్రభుత్వంపై మరింత బాధ్యతను మోపిందన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని తరహాలో తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాచరిక ఆలోచనలను ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారని వ్యాఖ్యానించారు. 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించామని పేర్కొన్నారు. 2047 విధాన పత్రంలో రైతులకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో 2.36 కోట్ల టన్నుల పంట దిగుబడులు రావడం గర్వకారణమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతుల నుంచి చివరి గింజ వరకూ కొంటామని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న సాగు గణనీయంగా పెరిగినట్లు వెల్లడించారు.

తెలంగాణ హక్కుల సాధన కోసం అన్ని వేదికల్లో పోరాడుతున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్‌కు తిరిగి ప్రాణం పోస్తున్నామని పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. మరోవైపు తెలంగాణ మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు రూ.లక్ష కోట్ల రుణాలిస్తామని తెలిపారు. ఇప్పటికే రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందజేశామన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలు రూ.10 వేల కోట్ల విలువైన ప్రయాణాలు సాగించారన్నారు. తెలంగాణ సాధన కోసం నిరుద్యోగ యువత పోరాటం చేసిందని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. ఉద్యోగ నియామక ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మరోవైపు పేదల జీవన స్థితిగతులు ఎలా ఉంటాయో తనకు తెలుసని తెలిపారు. అందుకే ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ.20,400 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలన్నది ప్రభుత్వం లక్ష్యమని వెల్లడించారు. ఈ ఏడాది మూడున్న లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

## విద్రోహ శక్తుల నుండి మన

# తెలంగాణను కాపాడుకుందాం

### : కేటీఆర్



తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దశాబ్దాల తరబడి సాగిన వివక్ష, అవమానాలు, అణచివేతకు ముగింపు పలికిన జూన్ 2వ తేదీ తెలంగాణ చరిత్రలోనే అత్యంత అద్భుతమైన రోజని ఆయన అభివర్ణించారు. అమరవీరుల త్యాగాలు, ఉమ్మడి ఆత్మగౌరవ పోరాటం వల్లే తెలంగాణ ప్రజలు విముక్తి సాధించారని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

ఉద్యమ కాలంలో వినిపించిన "తెలంగాణ వచ్చుడా... కేసీఆర్ సచ్చుడా" అనే నినాదాన్ని ప్రస్తావిస్తూ.. 60 ఏళ్ల సుదీర్ఘ కలని నిజం చేయడంలో తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు పోషించిన కీలక పాత్రను కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్ల పాటు సాగిన సుదీర్ఘ స్వరాష్ట్ర ఉద్యమంలో కానీ, ఆ తర్వాత తొమ్మిదిన్నరేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు కానీ, కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ఎల్లప్పుడూ తెలంగాణ ప్రగతి, ప్రజల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేసిందని స్పష్టం చేశారు. నేటికీ తమ పార్టీ ప్రజల గొంతుకగా నిలుస్తూ... తెలంగాణ అస్తిత్వానికి, ప్రగతికి ఒక రక్షణ కవచంలా నిలబడిందని పేర్కొన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ పాలన సాగుతున్న తరుణంలో ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు ఒక ప్రత్యక్ష పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రజల సేవ కోసం ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త పునరంకితం కావాలని కోరారు. తెలంగాణను దెబ్బతీయాలని చూస్తున్న విద్రోహ, వ్యతిరేక శక్తుల నుండి మన రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ఈ ఆవిర్భావ దినోత్సవం సాక్షిగా మనమంతా మళ్లీ ఒకసారి ప్రతిజ్ఞ చేద్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఈ సందర్భంగా ఆయన ఘన నివాళులర్పించారు.

## ఓట్ల గల్లంతుపై మీడియా దృష్టి పెట్టాలి

### : భట్టి విక్రమార్క



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై మీడియా ప్రత్యేక దృష్టి పెట్టాలని, అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ 'ఎస్ఐఆర్ మ్యాపింగ్' అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ఆయన కోరారు. సచివాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై ఆయన కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అసలు ప్రత్యర్థులే లేరని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ తీరును తప్పుబడుతూ.. "భారతీయ జనతా పార్టీ పక్కా రైతు వ్యతిరేక పార్టీ" అని ఆయన దుయ్యబట్టారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వాలకు, పార్టీలకు ప్రత్యేకంగా ప్రచారం అవసరం లేదని.. తాము చేసిన పనులే మాట్లాడతాయని చెప్పారు. ఇప్పటికే జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా ఏంటో నిరూపించుకుందని ఆయన గుర్తుచేశారు. ఇదే క్రమంలో అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం త్వరలోనే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందని భట్టి విక్రమార్క వెల్లడించారు.

## ఆగస్టు 6 లోపు ట్యాంక్ బండ్‌పై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి: కవిత



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి రోజైన ఆగస్టు 6వ తేదీ లోపు హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించాలని తెలంగాణ రాష్ట్ర సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై 12 ఏళ్లు పూర్తయినప్పటికీ, స్వరాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతపరమైన వెన్నెముకగా నిలిచిన జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ప్రభుత్వం ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం తీవ్ర విచారకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ప్రభుత్వం ఆగస్టు 6 లోపు విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమైతే, కనీసం తమ పార్టీకైనా అనుమతి ఇవ్వాలని, తామే స్వయంగా ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. అలాగే తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూనే, స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు, ఉద్యమకారులకు ఆమె ఘన నివాళులర్పించారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సరైన గుర్తింపు, గౌరవం దక్కాలని ఆమె కోరారు. అలాగే జూలై 2వ తేదీ లోపు అమరవీరుల కుటుంబాలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ డిమాండ్లను నెరవేర్చకపోతే, తమ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ వేదికగా ఒక భారీ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా, పెద్ద ఎత్తున వంటా-వార్పు నిరసన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు. అమరవీరుల త్యాగాలను మరవకుండా ఉద్యమ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించాలని హితవు పలికారు.

## తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా?

# రావొద్దనడానికి మీరెవరు

### : పవన్ కల్యాణ్ ఫైర్



తెలంగాణ గడ్డతో తనకు రాజకీయాలకు అతీతమైన అనుబంధం ఉందని, ఈ ప్రాంతంపై ఎనలేని ప్రేమ ఉందని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. తనపై కొందరు చేస్తున్న విమర్శలు, బెదిరింపుల నేపథ్యంలో ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఘాటుగా స్పందించారు. ఇకపై తెలంగాణలో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని సంచలన ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి తెరలేపారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావని, ఇక్కడ నీకేం పని అని కొందరు నన్ను ప్రశ్నిస్తున్నారు. దాడులు చేస్తామని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ ఏమైనా వాళ్ల అయ్య జాగీరా? ఇలాంటి బెదిరింపులకు భయపడే వ్యక్తిని నేను కాదు," అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో తనను తిరగనివ్వబోమని బెదిరించినప్పుడు, తన 'వారాహి' వాహనానికి అనుమతులు ఇచ్చి అండగా నిలబడింది తెలంగాణ సమాజమేనని ఆయన గుర్తుచేశారు. జనసేన పార్టీ పుట్టిందే తెలంగాణ నడిబొడ్డున అని, ఈ గడ్డ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనకు ఉందని స్పష్టం చేశారు.

**విభజన తీరునే వ్యతిరేకించాను**

తాను ఎన్నడూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకం కాదని పవన్ కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. "రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే నేను వ్యతిరేకించాను. పార్లమెంట్ తలుపులు మూసి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టాను. అంతేగానీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేను ఎప్పుడూ గౌరవించాను. సామాజిక తెలంగాణ రావాలన్నదే నా ఆకాంక్ష" అని వివరించారు. ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో మొదలైన వివాదాన్ని పట్టుకుని, ప్రెస్ క్లబ్‌లో సమావేశాలు పెట్టి మరీ తనను తిట్టే స్థాయికి కొందరు దిగజారారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్**

తనపై వస్తున్న భూకబ్జా ఆరోపణలపైనా పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. "హైదరాబాద్‌లో నేను ఒక చెరువును కబ్జా చేశానని ఆరోపిస్తున్నారు. నేను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నా. ఆ భూమిని పరిశీలించండి. నేను కబ్జా చేశానని నిరూపణ అయితే, ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవచ్చు. నాపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు" అని బహిరంగ సవాల్ విసిరారు. తనకు అధికారం మీద ఆశ లేదని, ఏపీలోనే తాను అధికారాన్ని ఆశించలేదని, అలాంటిది తెలంగాణలో ఎందుకు ఆశిస్తానని ప్రశ్నించారు. వ్యవస్థలో మార్పు తీసుకురావడమే తన ఏకైక లక్ష్యమని పునరుద్ఘాటించారు.

**క్షేత్రస్థాయిలోకి జనసేన.. ఇక పోటీయే**

తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయాలని క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు ఎప్పటినుంచో కోరుతున్నారని పవన్ తెలిపారు. "ఇన్నాళ్లూ ఓపిక పట్టాం. ఇకపై ఊరుకునేది లేదు. నేనే స్వయంగా తెలంగాణ అంతటా పర్యటిస్తాను. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుంది. ఎవరు ఏం చేసుకుంటారో చూసుకోండి" అంటూ తన రాజకీయ ప్రత్యర్థులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. తనను విమర్శిస్తున్న నాయకులు కనీసం ఆదిలాబాద్ అడవుల్లో కూడా పర్యటించి ఉండరని, తనకు తెలంగాణలోని ప్రతి మూల తెలుసని ఆయన అన్నారు. ఈ ప్రకటనతో తెలంగాణ రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా ప్లాస్టిక్ రహిత స్టాల్.

### పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి.

### వరంగల్ ను ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం : మంత్రి కొండా సురేఖ.

### స్టాల్‌ను సందర్శించి అభినందించిన మంత్రి సురేఖ, కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

హైద్రాబాద్ ఎస్టేట్ న్యూస్ /వరంగల్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చారిత్రాత్మక కాకతీయులు నిర్మించిన కుశమహల్ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు మంగళవారం కనులపండువగా సాగాయి. ఈ సంబరాలలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ రహిత స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకుంది. జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ శాఖ పక్షాన ఈ వైవిధ్యమైన స్టాల్‌ను ఏర్పాటు చేశారు.

ప్లాస్టిక్ రహిత వరంగల్ మన అందరి బాధ్యత: మంత్రి కొండా సురేఖ ఈ ప్రత్యేక స్టాల్‌ను రాష్ట్ర అడవులు, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు కలిసి సందర్శించారు. స్టాల్‌లో ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ప్రదర్శనకు ఉంచిన స్టీల్ పాత్రలు, జనపనార (జూట్) బ్యాగులు, కాగితపు సంచులను వారు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా





మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ జిల్లాను సంపూర్ణ ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవతో ప్రజల్లో విస్తృతంగా చైతన్యం తీసుకురావాలి అని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ మహమ్మారి వల్ల భూగర్భ జలాలు కలుషితమై, పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్లాస్టిక్ వాడకానికి చరమగీతం పాడాలని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ ఇండ్లలో ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో స్టీల్ పాత్రలు, మట్టి పాత్రలు, జనపనార, కాగితపు సంచులను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు పంచాయతీ రాజ్ శాఖ తీసుకుంటున్న ఈ చొరవను మంత్రి సురేఖ, కలెక్టర్ సత్య శారదలు అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వై. వి. గణేష్, డివిజనల్ పంచాయతీ అధికారులు వేదవతి, రాజీవ్ కుమార్, మండల పంచాయతీ అధికారులు తిరుణహరి శేషంజన్ స్వామి, పాక శ్రీనివాస్, కూచన ప్రకాష్, అంబటి సునీల్ కుమార్ రాజు, శ్రీధర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, పృథ్వీ, వినోద్, మురళి, ఈ పంచాయతీ ఆపరేటర్ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఎంతోమంది విద్యార్థి నాయకులు, యువత ప్రాణాలర్పించిన త్యాగఫలితమే మన తెలంగాణ

హైదరాబాద్ ఎస్టేట్ 02 జూన్

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం కాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలో ఈరోజు పట్టణ కార్యాలయం దగ్గర బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం చెన్నూర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజ రమేష్ బాబు మాట్లాడుతూ ముందుగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గం నుండి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నో దశాబ్దాల కలని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను ఒక పద్ధతిగా పట్టుదలతో అన్ని వర్గాలని కులాలని మతాలని కార్మిక సంఘాలని ఏకం చేసి ఒకే ఒక మాట తెలంగాణ సాధించుకుంటేనే మన జీవితాలు బాగుపడతాయి, అని చెప్పి ముందుండి నడిపించి మన కేసీఆర్ తెలంగాణను సాధించారని కొనియాడారు.

ఎంతోమంది విద్యార్థి నాయకులు, యువత ప్రాణాలర్పించిన త్యాగఫలితమే మన తెలంగాణ అని అన్నారు. సాధించుకున్న తెలంగాణను కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల వారికి అన్ని కులాల వారికి మతాల వారికి పథకాల రూపంలో వారి జీవితాలను మారుస్తూ బంగారు తెలంగాణ దిశగా ప్రయాణించింది.

దురదృష్టవశాత్తు గత 20 -23 సంవత్సరంలో జరిగినటువంటి ఎన్నికల్లో అమలు కాని హామీలు ఇచ్చి ఆరు గ్యారెంటీలు 420 హామీలతో గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారిని విస్మరిస్తూ తెలంగాణలో చావుకేకలకు మళ్ళీ శ్రీకారం చుడుతూ తెలంగాణ అంటే ప్రజల ఏడుపులు మరణాలు అన్న దిశగా దిగజార్చినటువంటి ఈ కాంగ్రెస్ సర్కార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అర్హత లేదని అన్నారు. ఉద్యమం జరుగుతున్న సమయంలో విద్యార్థి నాయకుల పైన తుపాకీ ఎత్తిపెట్టి కాల్చి చంపుతానని బెదిరించినటువంటి రేవంత్ రెడ్డికి నైతికత ఎక్కడ అని ప్రశ్నించారు, అప్పుడు ఎంపీగా ఉన్నటువంటి రేవంత్ రెడ్డిని తెలంగాణ కోసం రాజీనామా చేయమని అడిగితే తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడి ఆంధ్రా పాలకుల మరి ముఖ్యంగా చంద్రబాబు నాయుడు కాళ్ళకి అడుగులు మడుగులు నొక్కుతూ తెలంగాణ సాధనకు వ్యతిరేకంగా పనిచేసినటువంటి రేవంత్ రెడ్డికి కచ్చితంగా ఈరోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనే నైతిక అర్హత లేదని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ఒక ఎమ్మెల్సీని పట్టపగలు డబ్బులకి ప్రలోపెట్టి డబ్బులతో కొనాలని చెప్పి ఆలోచనతో అడ్డంగా దొరికినటువంటి ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డికి కచ్చితంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనే నైతిక అర్హత లేదని అన్నారు. యావత్ తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలు మళ్లీ కేసిఆర్ రావాలని కేసీఆర్ వస్తేనే తెలంగాణకు శ్రీరామరక్ష అని చెప్పి వేడుకుంటున్న సందర్భంలో బరాబర్ రెండు సంవత్సరాల తర్వాత మళ్లీ కెసిఆర్ నాయకత్వాన్ని గెలిపించుకొని మళ్లీ మన తెలంగాణ బాపు మన తెలంగాణ జాతిపిత కెసిఆర్ ని మరొక్కసారి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేసే బాధ్యత బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరం



తీసుకుంటామని తెలియజేస్తూ మళ్లీ ముఖ్యమంత్రి అయిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని బంగారు తెలంగాణగా కచ్చితంగా తీర్చిదిద్దుతామని నమ్మకం ఉందని బీఆర్ఎస్ పార్టీ తరఫున మీకు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి, కౌన్సిలర్స్ శశి కుమార్, వేనంక శ్రీనివాస్, భూమా గౌడ్, జక్కబోయిన మంజుల-కుమార్, కొప్పి రాజా శేఖర్, అర్నె సంధ్యా రాణి-సతీష్, కృపానందం, రంగలక్ష్మి -రాజు, బబ్బర స్వర్ణ లత, బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కంభగోని సుదర్శన్ గౌడ్, రామిడి కుమార్, జాడి శ్రీనివాస్, చంద్ర మౌళి, పైతర్ ఓదెలు, మాజీ కౌన్సిలర్స్ రెవెల్లి ఓదెలు, అలుగుల శ్రీలత సత్తయ్య, పారుపల్లి తిరుపతి, గడ్డం విజయ-రాజు, మూర్తి, అనిల్ రావు, యూత్ నాయకులు, రామిడి లక్ష్మి కాంత్, కుర్మా దినేష్, బండారి రాజు కుమార్, చంద్ర కాంత్, శ్రీకాంత్, కొండా కుమార్, రాజు, మణి, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలన

హైదరాబాద్ ఎస్టేట్ 02 జూన్

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మునిసిపాలిటీ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రను, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, రైతులు, ప్రజా సంఘాలు మరియు వివిధ వర్గాల ప్రజలు చేసిన ఉద్యమాలను గుర్తు చేశారు. తెలంగాణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, వారి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ పోషించిన చారిత్రాత్మక పాత్రను ఈ సందర్భంగా వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో రాజకీయంగా నష్టం జరుగుతుందని తెలిసినా, ప్రజల ఆకాంక్షలను గౌరవించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు. 2014లో మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం గత తొమ్మిదిన్నర సంవత్సరాల భారాస పాలనలో భారీ అప్పుల భారాన్ని మోసే పరిస్థితికి చేరుకుందని విమర్శించారు. లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసినప్పటికీ వాటి ఫలితాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందలేదని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని తెలిపారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వివరించారు. రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, కార్మికులకు, నిరుపేదలకు ప్రయోజనం చేకూరే విధంగా కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. రహదారుల



నిర్మాణం, తాగునీటి సదుపాయాల మెరుగుదల, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, విద్యా మరియు వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాలు పట్టణాభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి పనులు చేపడుతున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని వారి కలల తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం మరియు సమగ్ర అభివృద్ధి లక్ష్యాల సాధన ద్వారానే అమరవీరులకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

### జిల్లా ప్రజా ప్రతినిధులు కేఎల్ఆర్

### ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి జూన్ 02:)

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జాతీయజెండాను ఎగరేసిన శ్రీధర్ బాబు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్న ప్రభుత్వ పెద్దలు మంత్రితోపాటు జిల్లా ప్రజా ప్రతినిధులు సహా కేఎల్ఆర్ హాజరు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.






రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహా ప్రజా ప్రతినిధులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సహా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం సహా ఇంటింటికి ఉచిత విద్యుత్ సహా పేదలకు సన్నబియ్యం, రేషన్ కార్డులను అందిస్తున్నామని చెప్పారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ సహా అనేక పథకాలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వంపై భారం పడినా సంక్షేమం ఆగకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు సహా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీతో రంగారెడ్డి జిల్లా సహా మహేశ్వరం నియోజకవర్గం చిత్రపటం ప్రపంచ స్థాయిలో గుర్తింపు వస్తుందని కిచ్చెన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వినోద్ రాథోడ్

### పడమటి తండా గ్రామపంచాయతీలో జెండా ఎగరవేసిన సర్పంచ్ వినోద్ రాథోడ్





హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి జూన్ 2:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా లో సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని పడమటి తండా. సర్పంచ్ వినోద్ రాథోడ్ అన్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహేశ్వరం మండలం పడమటి తండా గ్రామంలో సర్పంచ్ వినోద్ రాథోడ్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నదని సర్పంచ్ వినోద్ రాథోడ్ చెప్పారు ఈ కార్యక్రమంలో పడమటి తండా సర్పంచ్ వినోద్ రాథోడ్ ఉప సర్పంచ్ రాజు నాయక్ వార్డు సభ్యులు శ్రీను, బాబూలాల్, తిరుపతి, బుజ్జి, సేవ్య, మరియు సెక్యూరిటీ సుభద్రాదేవి మరియు గ్రామ పెద్దలు లక్ష్మణ్, భాస్కర్, సురేష్, రవి, గోవింద్, బాబు మరియు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం ఫాబిసిటీ లో 33కేవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా జోన్ చీఫ్ ఇంజనీర్ పాండ్యా నాయక్

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి జూన్ 02:)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలో.. 02.06.2026 మంగళవారం మహేశ్వరం పరిధి లోని ఫాబిసిటీ 33కేవీ విద్యుత్ ఉపకేంద్రములో 12.5 ఎంవిఎ పవర్ ట్రాన్స్ఫర్మర్ ని అలాగే ఫ్యూచర్ సిటీ లోని మీర్కాన్ పేట్ 33కేవీ విద్యుత్ ఉపకేంద్రం లో 8 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫర్మర్ ల ను రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజనీర్ పాండ్య నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దాదాపు 3కోట్ల రూపాయల తో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటివల్ల ఫాబిసిటీ లోని పరిశ్రమలకు అలాగే ఫ్యూచర్ సిటీ లో ఏర్పాటు చేసే పరిశ్రమలకు నిరంతరమైన, నాణ్యమైన విద్యుత్ అందుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో రాజేంద్రనగర్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్, డిఈ లు గోపాలకృష్ణ, భాస్కర్, ఏడిఈ లు రామలింగారెడ్డి, స్వాతి ఏఈ లు చక్రపాణి, వేణుగోపాలరెడ్డి, రవితేజ, నర్సింహారావు లు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
03 బుధవారం జూన్ 2026

# తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం దేశపాగ నరసింహ

### రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం నందు పల్లి సర్పంచ్ దేశపాగ నరసింహ





( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి జూన్ 02:)
తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని నందు పల్లి సర్పంచ్ దేశపాగ నరసింహా అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మహేశ్వరం మండలంలోని నందు పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ దేశపాగ నరసింహ జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ఆయన అన్నారు.వారి పోరాట స్పూర్తి వల్లే నేడు మనకు స్వరాష్ట్ర ఫలాలు అందుతున్నాయని, అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను సుభిక్షంగా తీర్చిదిద్దడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# అన్నదానం మహా పుణ్యకార్యం

### బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు



హైదరాబాద్, జూన్ 02: అన్నదానం మహా పుణ్య కార్యమని బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఆర్ లక్ష్మణ్ రావు అన్నారు. అధిక మాసం మరియు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభ సందర్భంగా, బజరంగ్ సేన సంయుక్త కార్యదర్శి సునీల్ అగర్వాల్ తల్లి దివంగత శ్రీమతి ప్రేమలాతా అగర్వాల్ ఆత్మీయ సంస్మరణార్థం, గౌలిగూడ లోని శ్రీ రామ్ మందిరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ సేన బృంద సభ్యులు మనోజ్, సునీల్, శ్రీనివాస్, ఆకులారెడ్డి పాల్గొన్నారు.ఈ సేవా కార్యక్రమానికి బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షులు ఎన్. ఆర్. లక్ష్మణ రావు నాయకత్వం వహించారు. ఆయనతో పాటు అంకితభావం గల బజరంగ్ సేన సభ్యులు భక్తులకు, సమాజానికి సేవ చేయడంలో మనస్ఫూర్తిగా పాల్గొన్నారు. దివంగత ప్రేమలాతా అగర్వాల్ మహోన్నత స్మృతికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం కరుణ, నిస్వార్థ సేవ , భక్తి విలువలను ప్రతిబింబించింది. ఆమె ఆత్మ సమాజానికి దయ, సేవా కార్యక్రమాలకు స్ఫూర్తినిస్తూనే ఉండాలని వారు ఆకాంక్షించారు.

# ఇబ్రహీంపట్నం కోర్టు ఆవరణలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### తెలంగాణ సాధన అమరవీరుల త్యాగ ఫలితం జిల్లా కోర్టు ఇన్‌చార్జి న్యాయమూర్తి శ్రీనివాస్‌రావు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 2:-
ఇబ్రహీంపట్నం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నంలోని 15వ అదనపు జిల్లా కోర్టు ఆవరణలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక అమరవీరుల అపార త్యాగాలు, ఉద్యమకారుల అంకితభావం ఉన్నాయని పేర్కొన్నారు. వారి పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, రాష్ట్ర అభివృద్ధి మరియు నవనిర్మాణంలో న్యాయవ్యవస్థకు చెందినవారు, న్యాయవాదులు, ప్రజలు బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల సేవలు చిరస్మరణీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆకుల భిక్షపతి, ప్రధాన కార్యదర్శి బి. శ్రీనాథ్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ దాసరి శ్రీనివాస్ యాదవ్, స్పోర్ట్స్ సెక్రటరీ పొట్టి గణేష్, లైబ్రరీ సెక్రటరీ ధనుంజయ్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కావ్యతో పాటు సీనియర్ న్యాయవాదులు అంజన్ రెడ్డి, ముద్దం వెంకటేశం, నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, జగన్ గౌడ్, నిట్టు పాండు, జక్కుల జగన్, మల్లేష్, మధు, రామకృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# స్వరాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారుడిగా గర్విస్తున్నా: కప్పాటి పాండురంగారెడ్డి

## అహింసాయుత మార్గంలో సాధించుకున్న తెలంగాణ ఘనంగా 12వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి జూన్ 02:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...
దేశ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, అహింసాయుత మార్గంలో, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు దేశంలోనే సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకుందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ చైర్మన్,టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు.
తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకుంటున్న తరుణంలో, మంగళవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన ఒక ఉద్యమకారుడిగా ఈ వేడుకల్లో భాగస్వామిని కావడం తనకు ఎంతో గర్వంగా ఉందంటూ ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ....ఉద్యమ ప్రస్థానంలో భాగస్వామ్యం గొప్ప అనుభూతి“2001 ఏప్రిల్ 27న ఊపిరి పోసుకున్న తెలంగాణ రాష్ట్ర సమితి ( టిఆర్ఎస్) ద్వారా మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనే అవకాశం నాకు దక్కింది. కందుకూరు మండల మొట్టమొదటి పార్టీ కన్వీనర్‌గా, మండల అధ్యక్షుడిగా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్‌గా, రాజకీయ జేఏసీ అధికార ప్రతినిధిగా మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఉద్యమ నాయకుడితో కలిసి నడిచే అరుదైన అవకాశం నాకు లభించింది.“శాంతియుత పోరాటం: 14 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా, శాంతియుతంగా, అహింసా మార్గంలో సాగిన ఉద్యమం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది.ఎందరో అమరవీరుల ఆత్మబలిదానాలు, ఉద్యమకారుల పోరాటాలు అన్ని వర్గాల ప్రజల క్రియాశీలక భాగస్వామ్యం, రాజకీయ జేఏసీ ( జేఏసీ ) తోడ్పాటుతో తెలంగాణ ప్రజల దశాబ్దాల కల 2 జూన్ 2014న సాకారమైంది.
ఉద్యమ కాలంలో ఎన్నో అవమానాలను, ఆటుపోట్లను, ఆర్థిక నష్టాలను, వ్యక్తిగత ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ... ప్రజల ఆశీర్వాదంతో, భగవంతుడి దయతో ఉద్యమకారుడిగా నిలదొక్కుకోగలిగానని పాండురంగారెడ్డి గుర్తుచేసుకున్నారు.స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత తెలంగాణ ప్రభుత్వంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సేవలు అందించే అవకాశం రావడం, నేడు ఈ 12వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో గర్వంగా పాల్గొనడం తన జీవితంలోనే అత్యంత గొప్ప అనుభూతిని ఇచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

# మేడ్చల్ సర్కిల్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### కుత్బుల్లాపూర్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి.





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతిదీ మేడ్చల్
ఈ సందర్భంగా మేడ్చల్ సర్కిల్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి
ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. అమరవీరుల త్యాగఫలంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహిస్తూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం కలిసి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# తెలంగాణ ప్రగతికి కేసీఆర్ దూరదృష్టే పునాది : సబితా ఇంద్రారెడ్డి

### రాష్ట్ర సాధన నుంచి అభివృద్ధి వరకు కేసీఆర్ సేవలు మరువలేనివి : సబితా ఇంద్రారెడ్డి





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 2:-
మహేశ్వరం, జూన్ 2: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహేశ్వరం మండల కేంద్రంలోని పీఎస్‌వై ఫంక్షన్ హాల్‌లో భారత రాష్ట్ర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించి నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి పోరాట స్ఫూర్తికి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడిన ఆమె, ప్రత్యేక తెలంగాణ కోసం ప్రజల ఆకాంక్షలను కార్యరూపంలోకి తీసుకువచ్చిన నాయకత్వం కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. ఉద్యమ దశ నుంచి రాష్ట్ర నిర్మాణం వరకు ఆయన చూపిన నాయకత్వం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. రాష్ట్ర ఏర్పాటుతో ఆగిపోకుండా, పదేళ్లపాటు పాలనలో వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులు, విద్యుత్ రంగం, సంక్షేమ పథకాలు, రహదారులు, పారిశ్రామిక రంగం వంటి అనేక విభాగాల్లో తెలంగాణను దేశవ్యాప్తంగా గుర్తింపు పొందే స్థాయికి తీసుకెళ్లారని కొనియాడారు. నేడు రాష్ట్రం సాధించిన అభివృద్ధి, ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలు కేసీఆర్ దూరదృష్టి, పరిపాలనా సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో పార్టీ మరింత బలోపేతం కావాలంటే ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. త్వరలో చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి మహేశ్వరం నియోజకవర్గం పార్టీకి అండగా నిలుస్తుందని నిరూపించాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గులాబీ జెండా విజయయాత్ర కొనసాగేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వివిధ విభాగాల బాధ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఉత్సాహంతో సమావేశం సందడిగా సాగింది.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా.. బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ

### తెలంగాణ రాష్ట్ర ప్రగతికి ప్రజలే బలం.. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బీజేపీ నాయకుల సందేశం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 2:-
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. బి.ఎన్.రెడ్డి నగర్ చౌరస్తా, విజయపురి కాలనీ చౌరస్తా, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యాలయం, సాహెబ్ నగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రభారి మరియు ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు తదితరులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. రాష్ట్ర ఏర్పాటుకు దోహదపడిన ఉద్యమకారుల కృషి చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమం ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమని, రాష్ట్రం ఏర్పడిన తరువాత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అభిప్రాయపడ్డారు.
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని, ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. తెలంగాణ జయహో నినాదాల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమాలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
03 బుధవారం జూన్ 2026

# తెలంగాణ ప్రజల ఆకాంక్షల ఫలమే రాష్ట్ర ఆవిర్భావం..

## ఘనంగా నిర్వహించిన బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 2:-
రంగారెడ్డి జిల్లా: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై రాష్ట్ర ఆవిర్భావానికి దారితీసిన ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన బీజేపీ మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్, తెలంగాణ రాష్ట్ర సాధనలో భారతీయ జనతా పార్టీ పోషించిన పాత్రను గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల స్వప్నాలను సాకారం చేయడంలో బీజేపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచిందని ఆయన పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఈ రాష్ట్రం భవిష్యత్తులో మరింత సుభిక్షంగా, సమృద్ధిగా ఎదగాలని కోరుతూ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకుడు గోగికర్ రమేష్, సీనియర్ నాయకులు నాయిని పాండురంగ రెడ్డి, నడికుడి కృష్ణ, ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సంతోష్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శులు కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి, బీజేవైఎం నాయకులు శాంతి కుమార్, సాటు మల్లేష్, యాచారం వార్డు సభ్యుడు మస్కు యాదయ్య, మారోజు ప్రదీప్, జెల్ల శ్రీనాథ్ గౌడ్, కొండాపురం బాలరాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గడ్డం దయాకర్, జెల్ల కృష్ణతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు బీఆర్ఎస్ కార్యాలయం వేదిక

## తెలంగాణ సాధన త్యాగాల ఫలితం.. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఉద్యమ గాథను స్మరించిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 2:-
ఇబ్రహీంపట్నం: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాతీయ పతాకంతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని స్మరించుకున్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ సాధన కోసం జరిగిన దీర్ఘకాల పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ఉద్యమంలో భాగమైన ప్రతి ఒక్కరికీ నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది ఎన్నో ఏళ్ల ప్రజా ఉద్యమాల ఫలితమని పేర్కొన్నారు. లక్షలాది మంది ప్రజల ఆకాంక్షలు, ఉద్యమకారుల త్యాగాలు, కేసీఆర్ నాయకత్వంలో సాగిన నిరంతర పోరాటమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కారణమైందన్నారు. తెలంగాణ ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త దిశ లభించిందని, రాష్ట్ర ప్రజల స్వాభిమానం మరింత బలపడిందని తెలిపారు. తెలంగాణ అనేది కేవలం పరిపాలనా విభజన మాత్రమే కాకుండా ఆత్మగౌరవానికి, స్వయం నిర్ణయాధికారానికి ప్రతీకగా నిలిచిందన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేమని పేర్కొంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజల హక్కుల పరిరక్షణ, రాష్ట్ర అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలే తెలంగాణకు పునాది

## వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: డా. సూరమోని సత్యనారాయణ

## తెలంగాణ ఉద్యమ వీరుల త్యాగస్ఫూర్తి చిరస్మరణీయం

## అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టులు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 2:-
ఇబ్రహీంపట్నం: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక అమరవీరుల అపార త్యాగాలు, ఉద్యమకారుల అచంచల పోరాట స్ఫూర్తి ఉన్నాయని టీయూడబ్ల్యూజే (హెచ్-143) నియోజకవర్గ అధ్యక్షులు డా. సూరమోని సత్యనారాయణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్మారక చిహ్నానికి పూలమాలలు సమర్పించి వారి సేవలను స్మరించుకున్నారు. అనంతరం మాట్లాడిన డా. సూరమోని సత్యనారాయణ, ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో అనేక మంది యువత, విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు తమ జీవితాలను అర్పించారని గుర్తుచేశారు. వారి త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని అన్నారు. అమరవీరులు కలలు కన్న సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం వంటి అంశాల సాధన ద్వారానే అమరవీరుల ఆశయాలకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను భావితరాలకు చేరవేయడం సమాజంలోని ప్రతి వర్గం బాధ్యత అని ఆయన అన్నారు. అమరవీరుల పోరాట పటిమ, ఆత్మగౌరవం, అంకితభావం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (హెచ్-143) నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మొలుగు శ్రీనివాస్, నియోజకవర్గ తెన్జూ అధ్యక్షుడు వరికుప్పల అశోక్, సీనియర్ జర్నలిస్టులు దశరథ్, చెరుకూరి మల్లేష్, మహేష్ చారి, హనుమంత్ సుదర్శన్, నల్లోల కిషన్ తదితరులు పాల్గొని అమరవీరులకు ఘన నివాళులర్పించారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, వారి త్యాగాలను ఎప్పటికీ మరువబోమని కార్యక్రమంలో పాల్గొన్నవారు పేర్కొన్నారు.




## నేటి నుంచి అమల్లోకి తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టం



తెలంగాణలో న్యాయవాదుల భద్రతకు భరోసా కల్పిస్తూ రూపొందించిన 'అడ్వకేట్ల పరిరక్షణ చట్టం-2026' మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తూ అధికారికంగా నోటిఫై చేసింది. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ జీఓ నెం.41ను జారీ చేసింది.వృత్తిపరమైన విధుల్లో ఉన్న న్యాయవాదులపై దాడులు, వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో వారి రక్షణ కోసం ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలో అసెంబ్లీలో 'తెలంగాణ అడ్వకేట్ల పరిరక్షణ బిల్లు-2026'ను ఆమోదించింది. గవర్నర్ ఆమోదం పొందిన ఈ చట్టం ఇప్పుడు అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం న్యాయవాదులకు పోలీస్ రక్షణ, తప్పుడు కేసుల నుంచి భద్రత, వేధింపులపై ఫిర్యాదుల కోసం ప్రత్యేక యంత్రాంగం, బెదిరింపుల నుంచి రక్షణ వంటివి కల్పిస్తారు.ఇటీవల హైకోర్టు న్యాయవాది ఖాజా మొయిజుద్దీన్ హైదరాబాద్‌లో దారుణ హత్యకు గురైన కొద్దిరోజులకే ఈ చట్టం అమలులోకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. మే 23న మసాబ్ ట్యాంక్‌లోని తన ఇంటి వద్ద మొయిజుద్దీన్‌ను ఒక కారుతో ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టడంతో ఆయన మరణించారు. ఈ కేసులో కాంగ్రెస్ నేత ముజాహిద్ ఆలం ఖాన్, అతని తండ్రి సహా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వక్ఫ్ ఆస్తుల వివాదమే ఈ హత్యకు కారణమని, రూ.15 లక్షల సుపారీ ఇచ్చి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది.ఈ చట్టం న్యాయవాదుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారు నిర్భయంగా విధులు నిర్వర్తించడానికి దోహదపడుతుందని శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు గతంలో తెలిపారు. కర్ణాటక, రాజస్థాన్ తర్వాత దేశంలో ఇలాంటి చట్టాన్ని తీసుకొచ్చిన మూడో రాష్ట్రం తెలంగాణ కావడం విశేషం.

## పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు

## : మంత్రి పొన్నం ప్రభాకర్



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే ఇక్కడ సభలు నిర్వహించుకోవాలని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగడాన్ని మేం ఆపడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే హైదరాబాద్‌లో సభ పెట్టాలనుకోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 'నవ నిర్మాణ సంకల్ప సభ' నిర్వహించాలని పవన్ కల్యాణ్ మొదట భావించారు. అయితే, శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు భారీ సభకు అనుమతి నిరాకరించారు. దీంతో జనసేనాని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ పరిణామాలపై హుస్నాబాద్‌లో సోమవారం మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఇక్కడి ప్రజల ఆత్మగౌరవాన్ని పవన్ దెబ్బతీశారు. అలాంటి వ్యక్తి, తెలంగాణకు ఎంతో భావోద్వేగమైన ఆవిర్భావ దినోత్సవాన సభ ఎలా పెడతారు?" అని ప్రశ్నించారు. పవన్‌ను 'పెయిడ్ ఆర్టిస్ట్'గా అభివర్ణించిన పొన్నం, ఆయన పర్యటన వెనుక బీజేపీ వంటి ఇతర పార్టీల అజెండా ఏమైనా ఉందా అని అనుమానం వ్యక్తం చేశారు.నాలుగు నెలల క్రితం పవన్ తెలంగాణకు వచ్చినప్పుడు ప్రభుత్వం ఆయనకు ప్రోటోకాల్ ఇచ్చి స్వాగతించిందని గుర్తుచేశారు. ఆయన రాష్ట్రానికి రావడాన్ని ఎవరూ అడ్డుకోరని, కానీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు. దివంగత ప్రజా గాయకుడు గద్దర్‌కు సంబంధించిన వ్యాఖ్యలను కూడా ప్రస్తావిస్తూ పవన్ క్షమాపణ చెప్పాలని పొన్నం డిమాండ్ చేశారు.ఏపీ ప్రజలను తెలంగాణ స్వాగతిస్తుందని మంత్రి అన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామని, తెలంగాణలో తిరగవచ్చని స్పష్టం చేశారు. తెలంగాణలో ఏపీ ప్రజలకు ఏం పని అని తాము అనడం లేదని వ్యాఖ్యానించారు. కానీ తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతినే చర్యలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. బీజేపీ లేదా బీఆర్ఎస్ నుంచి చిట్టీలు వస్తున్నాయా అని నిలదీశారు.

## జైలు నుంచి వచ్చాక నాన్న నేరుగా ఇంటికి రాలేదు..

## డీకే శివకుమార్ కుమార్తె ఎమోషనల్ పోస్ట్



కర్ణాటక ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ జూన్ 3న ప్రమాణస్వీకారం చేయనున్న వేళ, ఆయన పెద్ద కుమార్తె ఐశ్వర్య తన తండ్రి గురించి సామాజిక మాధ్యమాల్లో చేసిన ఒక పోస్ట్ అందరి హృదయాలను హత్తుకుంటోంది. ప్రజాసేవకే అంకితమైన తన తండ్రి నిబద్ధతను వివరిస్తూ ఆమె పంచుకున్న ఓ సంఘటన ప్రస్తుతం వైరల్ అవుతోంది. కొన్నేళ్ల క్రితం తన తండ్రి జైలు నుంచి విడుదలైనప్పుడు జరిగిన ఒక విషయాన్ని ఐశ్వర్య గుర్తుచేసుకున్నారు.అప్పుడు ఆయన నేరుగా ఇంటికి రాకుండా, ఢిల్లీలో ఎదురుచూస్తున్న పార్టీ కార్యకర్తలు, మద్దతుదారుల వద్దకు వెళ్లారని గుర్తు చేసుకున్నారు. "సరైన చెప్పులు కూడా లేకుండా, తిండి తినకుండా వారు నాన్న కోసం ఎదురుచూస్తున్నారు. అందుకే ఆయన ముందు వారి వద్దకే వెళ్లారు" అని ఐశ్వర్య రాశారు. నేరుగా ఇంటికి రానందుకు తాను రెండు రోజులు నాన్నతో మాట్లాడలేదని, కానీ ఆ తర్వాత ఆయన ప్రాధాన్యతలు ప్రజలేనని అర్థం చేసుకున్నానని ఆమె పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం నాలుగు దశాబ్దాలుగా తన తండ్రి చేసిన త్యాగాలను పార్టీ నాయకత్వం గుర్తించి, ఇప్పుడు ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం సంతోషంగా ఉందని ఐశ్వర్య పేర్కొన్నారు. "కంగ్రాట్స్ అప్పా" అంటూ తండ్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.మే 28న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామా చేయడంతో, కాంగ్రెస్ శాసనసభాపక్షం డీకే శివకుమార్‌ను ఏకగ్రీవంగా తమ నేతగా ఎన్నుకుంది. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్ ఆయన్ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించారు. జూన్ 3న సాయంత్రం 4:05 గంటలకు బెంగళూరులోని లోక్ భవన్‌లో శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు.


# నేటి నుంచి అమల్లోకి తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టం

తెలంగాణలో న్యాయవాదుల భద్రతకు భరోసా కల్పిస్తూ రూపొందించిన 'అడ్వకేట్ల పరిరక్షణ చట్టం-2026' మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తూ అధికారికంగా నోటిఫై చేసింది. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ జీఓ నెం.41ను జారీ చేసింది.వృత్తిపరమైన విధుల్లో ఉన్న న్యాయవాదులపై దాడులు, వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో వారి రక్షణ కోసం ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలో అసెంబ్లీలో 'తెలంగాణ అడ్వకేట్ల పరిరక్షణ బిల్లు-2026'ను ఆమోదించింది. గవర్నర్ ఆమోదం పొందిన ఈ చట్టం ఇప్పుడు అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం న్యాయవాదులకు పోలీస్ రక్షణ, తప్పుడు కేసుల నుంచి భద్రత, వేధింపులపై ఫిర్యాదుల కోసం ప్రత్యేక యంత్రాంగం, బెదిరింపుల నుంచి రక్షణ వంటివి కల్పిస్తారు.ఇటీవల హైకోర్టు న్యాయవాది ఖాజా మొయిజుద్దీన్ హైదరాబాద్‌లో దారుణ హత్యకు గురైన కొద్దిరోజులకే ఈ చట్టం అమలులోకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. మే 23న మసాబ్ ట్యాంక్‌లోని తన ఇంటి వద్ద మొయిజుద్దీన్‌ను ఒక కారుతో ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టడంతో ఆయన మరణించారు. ఈ కేసులో కాంగ్రెస్ నేత ముజాహిద్ ఆలం ఖాన్, అతని తండ్రి సహా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వక్ఫ్ ఆస్తుల వివాదమే ఈ హత్యకు కారణమని, రూ.15 లక్షల సుపారీ ఇచ్చి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది.ఈ చట్టం న్యాయవాదుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారు నిర్భయంగా విధులు నిర్వర్తించడానికి దోహదపడుతుందని శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు గతంలో తెలిపారు. కర్ణాటక, రాజస్థాన్ తర్వాత దేశంలో ఇలాంటి చట్టాన్ని తీసుకొచ్చిన మూడో రాష్ట్రం తెలంగాణ కావడం విశేషం.



RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
03 బుధవారం జూన్ 2026

# 2027 గోదావరి పుష్కరాలు చరిత్రలో నిలిచిపోవాలి: చంద్రబాబు



2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో మంత్రుల కమిటీ, ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామని, ఇది యాత్రికులకు అదనపు ఆకర్షణగా నిలుస్తుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ధవళేశ్వరం నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు ఉన్న ప్రాంతాన్ని 'అఖండ గోదావరి కారిడార్'గా అభివృద్ధి చేయాలని సూచించారు. పుష్కరాల కోసం అభివృద్ధి చేసే అన్ని మౌలిక సదుపాయాలు గోదావరి బేసిన్ ప్రాంతానికి శాశ్వత ఆస్తులుగా మారాలని ఆకాంక్షించారు. ఈ పుష్కరాలతో రాజమహేంద్రవరం ఒక ప్రధాన మహానగరంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో మొత్తం 525 ఘాట్లను సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పుష్కరాలకు దాదాపు 9.95 కోట్ల మంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. యాత్రికుల సౌకర్యార్థం రహదారి, రైల్వే ట్రాఫిక్ నిర్వహణపై దృష్టి పెట్టాలని, పుష్కర ఘాట్లకు క్రమపద్ధతిలో నంబర్లు కేటాయించాలని ఆదేశించారు.

ప్రత్యేక రైళ్లు, కేంద్రం నుంచి ఆర్థిక సహాయం కోరుతూ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాయాలని అధికారులకు సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన క్షేత్రస్థాయి పర్యటన సిఫార్సులను కూడా ప్రణాళికలో చేర్చాలని తెలిపారు. జూన్ 24 నాటికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని, ఆ తర్వాత పుష్కరాలకు అధికారికంగా కౌంట్‌డౌన్ ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు.

# చెరువు కబ్జా ఆరోపణలపై పవన్ కల్యాణ్ ఫైర్.. రేవంత్ ప్రభుత్వానికి సవాల్




ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తనపై వస్తున్న చెరువు కబ్జా ఆరోపణలపై తీవ్రస్థాయిలో స్పందించారు. ఆ ఆరోపణలు నిరూపిస్తే సదరు ఆస్తిని తెలంగాణ ప్రభుత్వానికే రాసిస్తానని సవాల్ విసిరారు. మంగళవారం హైదరాబాదులోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "మేము ఒక చెరువుని కబ్జా చేశామంట, నాకేం పనిలేదా? నిజంగా మీరు అన్నట్టుగా కబ్జా చేస్తే నా ఇల్లు తగలబెట్టేసేవారు" అంటూ పవన్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని తాను నేరుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే చెబుతున్నానని పేర్కొన్నారు. ఆయనంటే తనకు ఇష్టం, గౌరవం ఉన్నాయని అన్నారు. "పవన్ కల్యాణ్ ఒక చెరువును ఆక్రమించుకున్నాడని మీరు నిరూపిస్తే, ఈరోజు నేను సంతోషంగా తెలంగాణ ప్రభుత్వానికి ఆ చెరువును రాసి ఇచ్చేస్తున్నాను" అని ఆయన అన్నారు. గతంలో కూడా తనను ఇబ్బంది పెట్టేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయని పవన్ అన్నారు.

# బెంగళూరు–విజయవాడ ఎక్స్ ప్రెస్ హైవే.. 4 గంటల సమయం ఆదా!



బెంగళూరు, విజయవాడ నగరాలను కలిపే ఆరు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ యాక్సెస్ కంట్రోల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ రహదారి అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా కడప జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి భారీ ఊతం లభించనుంది. ఆంగ్ల మీడియా కథనం ప్రకారం, జాతీయ రహదారి–544+లో భాగంగా బెంగళూరు–కడప–విజయవాడ ఆర్థిక కారిడార్‌ను అభివృద్ధి చేస్తున్నారు.ఈ కొత్త రహదారి నిర్మాణంతో బెంగళూరు–విజయవాడ మధ్య దూరం సుమారు 110 కిలోమీటర్లు తగ్గనుంది. దీంతో ప్రయాణ సమయం 3 నుంచి 4 గంటలు ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మార్గం బెంగళూరు–హైదరాబాద్ (చీఎ–44), చెన్నై–విజయవాడ (చీఎ–16) మార్గాలను అనుసంధానం చేస్తుంది. శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల మీదుగా ఈ హైవే వెళ్లనుంది.ఈ ప్రాజెక్టు వల్ల అత్యధికంగా లబ్ధి పొందనున్నది కడప జిల్లానే. జిల్లాలోని 12 మండలాల మీదుగా సుమారు 123.5 కిలోమీటర్ల మేర ఈ రహదారి నిర్మాణం జరుగుతోంది. జిల్లాలో ఆరు ప్యాకేజీల కింద రూ.5,377.72 కోట్లతో పనులు చేపడుతున్నట్లు కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. 2025 మార్చి నాటికే అటవీ, వన్యప్రాణుల అనుమతులు లభించడంతో పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. భూసేకరణ ప్రక్రియ కూడా చివరి దశలో ఉంది. ఈ హైవేతో బెంగళూరు నుంచి హిందూపురం, కొప్పర్తి పారిశ్రామిక కేంద్రాలకు ప్రత్యక్ష కనెక్టివిటీ మెరుగుపడుతుందని మాజీ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మార్గంలో అత్యాధునిక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఉపయోగించుకున్న దూరానికే టోల్ చెల్లించే విధానం అమలు చేయనున్నారు. కడప జిల్లా పరిధిలో 7 ఇంటర్‌ఛేంజ్‌లు, 4 వే–సైడ్ అమెనిటీస్ (ప్రయాణికుల సౌకర్య కేంద్రాలు) ఏర్పాటు చేయనుండటం విశేషం.

# భారత ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పిన జర్మనీ



భారత ప్రయాణికులకు జర్మనీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై జర్మనీలోని విమానాశ్రయాల మీదుగా ఇతర దేశాలకు ప్రయాణించే భారతీయులకు ఎయిర్‌పోర్ట్ ట్రాన్సిట్ వీసా అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధన 2026 జూన్ 3 నుంచి అమల్లోకి వస్తుందని ఢిల్లీలోని జర్మన్ రాయబార కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.ఈ ఏడాది జనవరిలో జర్మన్ ఫెడరల్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ భారత పర్యటన సందర్భంగా కుదిరిన ఒప్పందంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాయబార కార్యాలయం వివరించింది. భారత్–జర్మనీ సంబంధాలను మరింత బలోపేతం చేయడం, ప్రజల రాకపోకలను సులభతరం చేయడం, ఆర్థిక బంధాలను పటిష్ఠం చేయడంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంది.ప్రధాని నరేంద్ర మోదీ, మెర్జ్ మధ్య జరిగిన సమావేశంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు గణనీయంగా పెరగడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. 2024లో రికార్డు స్థాయిలో ద్వైపాక్షిక వాణిజ్యం జరిగిందని, 2025లో కూడా అదే సానుకూల ధోరణి కొనసాగుతోందని అన్నారు. ఆ పర్యటనలో భాగంగా వాణిజ్యం, టెక్నాలజీ, ఆరోగ్యం, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాల్లో సుమారు 19 ఒప్పందాలు కుదిరాయి. ఇండియా–మిడిల్ ఈస్ట్–యూరప్ ఎకనామిక్ కారిడార్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఇరు నేతలు పునరుద్ఘాటించారు

# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
## అమరుల త్యాగాల స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
## మంత్రి శ్రీధర్ బాబు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 2:–
రంగారెడ్డి జిల్లా: ఇబ్రహీంపట్నం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి, అనంతరం పోలీసు శాఖ అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుని వారికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమం ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి రంగాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలకు మరింత చేరువగా పరిపాలన అందుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, టీఆర్‌డీసీ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా, హాజరైన వారందరూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.

# శాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 2:–
రంగారెడ్డి జిల్లా: శాద్‌నగర్: ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ మంగళవారం శాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని ఎస్‌హెచ్‌ఓతో పాటు పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమైన కమిషనర్, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్, క్రమశిక్షణ, విధుల నిర్వహణలో సమర్థత వంటి అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, పోలీస్ స్టేషన్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, నేరాల నివారణకు గస్తీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, వారికి అందుబాటులో ఉండే విధంగా పోలీసులు పనిచేయాలని ఆదేశించారు. పోలీసింగ్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో, సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ డా. తరుణ్ జోషి స్పష్టం చేశారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ తమ పరిధిలో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేయాలని సూచించారు. కమిషనర్ ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తామని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని శాద్‌నగర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది హామీ ఇచ్చారు. ఈ సందర్శన సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాల పనితీరును కమిషనర్ పరిశీలించి, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సూచించినట్లు సమాచారం.

# అమరవీరులను స్మరించి నివాళులు అర్పించిన రామాలయం యూత్



హైదరాబాద్ ఎస్టేట్ 02 జూన్
మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రామాలయం చౌరస్తా ఏరియాలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద, స్థూప నిర్మాణ కర్తలు రామాలయం యూత్ ఆర్గనైజేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపానికి పూలమాలలు, క్యాండిల్స్ వెలిగించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామాలయం యూత్ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రెటరీ దండు సదానందం మాట్లాడుతూ.. తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఎంతోమంది ఆత్మ బలిదానాలు చేసుకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆనాడు ఉన్న ఉద్యమ సమయంలో రామాలయం ఆధ్వర్యంలో మొదటిగా, "జై తెలంగాణ" నినాదంతో రైళ్లకు బస్సులకు, ఆటోలు కార్లకు, బైకులకు స్టిక్కర్లు వేసి ఉద్యమం ప్రారంభించి, అమరవీరుల స్థూపం నిర్మాణం చేసేందుకు స్థానిక ప్రజలు సహకారంతో విరాళాల సేకరించడం తోపాటు ఆ డబ్బులు సరిపోక వంటలు మార్పులు చేసి తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేసి ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ ప్రాంతంలో అమరవీరుల స్తూపం ఏర్పాటు చేయడంతో అనేక ఉద్యమాలు ఇక్కడి నుంచి ప్రారంభమై ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు వచ్చిందని గుర్తు చేశారు. ఆనాటి ఉద్యమం కోసం పాటుపడిన ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక ఉద్యమాభి వందనాలు తెలిపారు. స్వరాష్ట్రం సాధించినప్పటికీ నీళ్లు, నిధులు నియామకాలు తెలంగాణ రాష్ట్రానికి అందలేదని, ఇప్పటికి తెలంగాణ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య వెంటాడుతుందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప నిరుద్యోగుల బతుకులు మాత్రం మారడం మారడం లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వం నిరుద్యోగుల కోసం నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో పోరాటం చేసిన అమరులకు తుమ్మలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఈ ప్రాంతానికి నియోజకవర్గ ఎమ్మెల్యేగా, కార్మిక శాఖ మంత్రిగా ఉన్న వివేక్ వెంకటస్వామి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాలయం యూత్ సభ్యులు జాడి శ్రీనివాస్, కంది మహేందర్ బాబు, గుజ్జ కిరణ్ కుమార్, జకినబోయిన కుమార్, గుత్తుల మహేష్ దుర్గ, సీపీఐ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రష్యా చేరుకున్న ఏపీ మంత్రి నారా లోకేష్







ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ రష్యా పర్యటనకు వెళ్లారు. ఆరు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం రష్యా రాజధాని మాస్కో చేరుకున్నారు. మాస్కో విమానాశ్రయంలో లోకేష్‌కు భారత రాయబార కార్యాలయ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ నిఖిలేశ్ గిరి, స్థానిక ఆంధ్ర ప్రవాస భారతీయులు (ఎన్నారైలు) ఘన స్వాగతం పలికారు. ఆయన జూన్ 7 వరకు రష్యాలోనే పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా ఆయన సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగే అంతర్జాతీయ ఆర్థిక వేదిక (ఎూ×జుఖీ 2026) సదస్సులో పాల్గొననున్నారు. ఇది రష్యాలో జరిగే కీలకమైన అంతర్జాతీయ వాణిజ్య, పెట్టుబడుల సదస్సు. ఈ వేదికపై లోకేష్ ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక రంగాల్లో ఉన్న అవకాశాలను వివరించనున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విదేశీ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడమే లక్ష్యంగా చేపడుతున్న చర్యల్లో ఈ పర్యటన ఒక భాగమని తెలుస్తోంది. పర్యటనకు సంబంధించిన మరిన్ని వివరాలు సదస్సు జరుగుతున్న కొద్దీ వెల్లడయ్యే అవకాశం ఉంది.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in



# బాలీవుడ్‌లో అలా.. టాలీవుడ్‌లో ఇలా

## : జాన్వీ కపూర్ ఆసక్తికర వ్యాఖ్యలు



టాలీవుడ్, బాలీవుడ్ చిత్ర పరిశ్రమల పని సంస్కృతిపై నటి జాన్వీ కపూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలుగు సినిమా సెట్స్‌లో ఇచ్చే గౌరవం, అక్కడి వాతావరణం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. రామ్ చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటించిన జాన్వీ రెండు పరిశ్రమల మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసాలను పంచుకున్నారు.

క్రియేటివిటీకే ప్రాధాన్యం

తెలుగు చలనచిత్ర పరిశ్రమ పూర్తిగా సినిమాపై ఉన్న ఇష్టం, పట్టుదలతో నడుస్తుందని జాన్వీ కపూర్ అభిప్రాయపడ్డారు. మంచి సినిమా తీయడం కోసమే ఇక్కడి దర్శకులు ప్రాధాన్యం ఇస్తారని చెప్పారు. అవసరమైతే నిర్మాణ సమయాన్ని పొడిగిస్తారని పేర్కొన్నారు. షూటింగ్ షెడ్యూల్స్ కంటే సృజనాత్మకతకే ఎక్కువ విలువ ఉంటుందని వివరించారు. హిందీ పరిశ్రమలో మాత్రం అంతా పక్కా ప్రణాళిక, గడువుల ప్రకారం జరుగుతుందని చెప్పారు. బాలీవుడ్‌లో సమయానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం వల్ల కొన్నిసార్లు కథ విషయంలో రాజీ పడాల్సి వస్తుందని వివరించారు.

భోజన విరామానికి ప్రత్యేక గౌరవం

తెలుగు సినిమా సెట్స్‌లో నటీనటులు, సాంకేతిక నిపుణులను చూసుకునే విధానం అద్భుతంగా ఉంటుందని జాన్వీ ప్రశంసించారు. ఇక్కడ పని వేళలు చాలా పద్ధతిగా ఉంటాయని, అందరికీ తగినంత విశ్రాంతి దొరుకుతుందని చెప్పారు. ముఖ్యంగా లంచ్ బ్రేక్‌ను ఇక్కడ చాలా సీరియస్‌గా తీసుకుంటారని వెల్లడించారు. సెట్స్‌లో అందరూ ప్రశాంతంగా తిని, మళ్లీ ఉత్సాహంగా పని చేసేలా ప్రోత్సహిస్తారని అన్నారు. రోజుకు 9 నుంచి 10 గంటలు మాత్రమే షూటింగ్ చేస్తారని, నైట్ షూట్స్ కూడా తెల్లవారుజామునే ముగించి విశ్రాంతి ఇస్తారని వెల్లడించారు. ముంబైలో ఇలాంటి వాతావరణం కనిపించదని స్పష్టం చేశారు.

చరణ్ ఆసక్తికర వ్యాఖ్యలు

బాలీవుడ్‌లో సినిమాలు చాలా వేగంగా ముగుస్తాయని, ఆ పనితీరు తనకు ఎంతో ఇష్టమని హీరో రామ్ చరణ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. తాము నటిస్తున్న 'పెద్ది' సినిమా కోసమే రెండు సంవత్సరాల కాలంలో సుమారు 285 రోజులు షూటింగ్ చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. దీనిపై జాన్వీ స్పందిస్తూ బాలీవుడ్‌లో కొన్ని సినిమాలు కేవలం 30 నుంచి 40 రోజుల్లోనే పూర్తయిపోతాయని చెప్పారు. రెండు పరిశ్రమల నిర్మాణ శైలిలో ఎంతో తేడా ఉందని అన్నారు.

## 'ఐరన్ లెగ్' ట్రోలింగ్‌పై కృతి శెట్టి ఘాటు స్పందన




'ఉప్పెన' సినిమాతో రాత్రికి రాత్రే స్టార్ స్టేటస్ సంపాదించుకున్న యువ నటి కృతి శెట్టి, తనపై జరుగుతున్న సోషల్ మీడియా ట్రోలింగ్‌పై ఎట్టకేలకు నోరు విప్పారు. ఉప్పెన తర్వాత 'బంగార్రాజు', 'శ్యామ్ సింగ రాయ్' వంటి చిత్రాలు మంచి విజయాన్ని అందించినప్పటికీ, ఆ తర్వాత ఆమె నటించిన వరుస తెలుగు సినిమాలు బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశపరిచాయి. వీటికి తోడు ఇటీవల ఆమె నటించిన తమిళ చిత్రాలు 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ', 'వా వా వాతియార్' కూడా ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో, నెటిజన్లు ఆమెను 'ఐరన్ లెగ్' అంటూ దారుణంగా ట్రోల్ చేయడం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఒక తాజా ఇంటర్వ్యూలో మాట్లాడిన కృతి శెట్టి, తనపై వస్తున్న విమర్శలను నేరుగా తిప్పికొడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక సినిమా ఫ్లాప్ అయితే దానికి హీరోయిన్లను బ్లేమ్ చేయడం చాలా అన్యాయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సినిమాల్లో హీరోయిన్ల పాత్ర నిడివి చాలా తక్కువగా ఉంటుందని, సినిమాను ఎలా తీయాలి లేదా కథను ఎలా నడపాలనే విషయాల్లో తమకు ఎలాంటి నిర్ణయాధికారాలు ఉండవని స్పష్టం చేశారు. అలాంటప్పుడు తమపై 'ఐరన్ లెగ్' అనే ట్యాగ్ వేయడం విచిత్రంగా ఉందని, అసలు పరిశ్రమలో ఒక సక్సెస్‌ఫుల్ సినిమాను ఎలా తీయాలో ఎవరికీ ముందుగా తెలియదని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. కృతి శెట్టి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్, కోలీవుడ్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. సినిమా ఫ్లాప్ అయితే హీరోయిన్లను మాత్రమే టార్గెట్ చేయడం తప్పు అంటూ ఒక వర్గం ఆమెకు మద్దతు తెలుపుతుండగా, మరో వర్గం మాత్రం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సినిమా హిట్ అయినప్పుడు క్రెడిట్ తీసుకునే హీరోయిన్లు, ఫ్లాప్ అయినప్పుడు మాత్రం బాధ్యత తీసుకోరా? అంటూ కొందరు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. అలాగే సక్సెస్ ఫార్ములా ఎవరికీ తెలియదంటూ కృతి చేసిన వ్యాఖ్యలు సీనియర్ దర్శకులు, నిర్మాతల అనుభవాన్ని తక్కువ చేసి చూపించేలా ఉన్నాయంటూ పరిశ్రమలోని కొందరు అభిప్రాయపడుతున్నారు.

## 72 టేక్స్ నాన్సెన్స్.. సింగిల్ టేక్ యాక్టర్‌ని!



టాలీవుడ్‌లో పాత్ర ఏదైనా దానికి ప్రాణం పోసే యాక్టర్ల లిస్ట్ లో సీనియర్ నటుడు జగపతిబాబు పేరు ముందు వరుసలో ఉంటుంది. హీరోగా కెరీర్ ప్రారంభించి, తరువాత క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, విలన్‌గా, ఎమోషనల్ క్యారెక్టర్లతో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆయన, ఇప్పుడు పెద్ది సినిమాతో మరోసారి తన టాలెంట్ ను చాటుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో వైరలవుతున్న ఓ ప్రచారంపై స్పందించిన జగపతిబాబు, తనపై వస్తున్న అసత్య కథనాలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు.అయితే రీసెంట్ గా జగపతిబాబు ఓ సీన్ కోసం ఏకంగా 72 టేక్స్ తీసుకున్నారనే ప్రచారం జరిగింది. ఈ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో అభిమానుల్లోనూ చర్చకు దారితీసింది. అయితే ఈ విషయంపై స్పందించిన జగపతిబాబు, అలాంటి ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఒక నటుడి పనితీరును అర్థం చేసుకోకుండా ఇలాంటి పుకార్లు సృష్టించడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా తాను రెండు టేక్స్‌లోనే సన్నివేశాన్ని పూర్తి చేస్తానని, అత్యవసర పరిస్థితుల్లో మూడో టేక్ మాత్రమే అవసరమవుతుందని వెల్లడించారు.తనపై వచ్చిన పుకార్ల గురించి మాట్లాడుతూ, అదంతా నాన్సెన్స్ అని, పిచ్చి కుక్కలు ఏదోకటి వాగుతుంటాయి, మొరుగుతుంటాయి. అవన్నీ నిజాలెలా అవుతాయని ప్రశ్నించారు. 72 టేక్స్ తీసుకున్నాడని అనడంలో అసలు అర్థముందా అంటూ ఫైర్ అయ్యారు. మ్యాగ్జిమమ్ 3 టేక్స్ తీసుకుంటారు. నా సైడ్ నుంచి 2 టేక్స్ మాత్రమే తీసుకుంటానని చెప్తూ, యాక్టింగ్ లో ఎక్స్‌పీరియెన్స్, పాత్రపై అవగాహన, భావోద్వేగాలను కచ్చితంగా వ్యక్తీకరించే సామర్థ్యం ఉంటే అనవసరంగా ఎక్కువ టేక్స్ అవసరం ఉండదని జగపతిబాబు వ్యాఖ్యానించారు. పెద్ది సినిమా క్లైమాక్స్‌లో సుమారు నాలుగు నిమిషాల పాటు సాగే కీలకమైన సన్నివేశాన్ని ఒకే టేక్‌లో పూర్తి చేశానని చెప్పడం ద్వారా తన ప్రొఫెషనలిజాన్ని ఆయన మరోసారి నిరూపించారు. ముఖ్యంగా ఎమోషన్స్ కు ప్రాధాన్యం ఉన్న సన్నివేశాల్లో కూడా తనకు పాత్రపై పూర్తి పట్టు ఉంటుందని ఆయన మాటల్లో స్పష్టమైంది.జగపతిబాబు కెరీర్‌ను పరిశీలిస్తే, ప్రతి దశలోనూ తనను తాను కొత్తగా ఆవిష్కరించుకున్న నటుడిగా కనిపిస్తారు. హీరోగా గుర్తింపు పొందిన తర్వాత వచ్చిన సవాళ్లను అవకాశాలుగా మార్చుకుని, విలన్ పాత్రల్లో కొత్త ట్రెండ్ సృష్టించారు. లెజెండ్, నాన్నకు ప్రేమతో, రంగస్థలం లాంటి సినిమాల్లో ఆయన చూపించిన యాక్టింగ్ ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది. ఇప్పుడు పెద్దిలో అప్పలసూరి పాత్ర ద్వారా మరో బలమైన పాత్రను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.అప్పలసూరి క్యారెక్టర్ గురించి మాట్లాడుతూ, తన కెరీర్లోనే ఆ పాత్ర ప్రత్యేకంగా గుర్తుండిపోతుందని, గెటప్ పరంగా, ఎమోషన్స్ పరంగా, యాక్టింగ్ కు ఉన్న స్కోప్ పరంగా ఈ క్యారెక్టర్ తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. డైరెక్టర్ బుచ్చిబాబు సానా తన పాత్రను ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దారని, ఆ క్రెడిట్ మొత్తం ఆయనకే చెందుతుందని అన్నారు. రామ్ చరణ్‌తో ఇప్పటికే రంగస్థలంలో గుర్తుండిపోయే పాత్రలో కనిపించిన జగపతిబాబు, పెద్దిలో మరోసారి చరణ్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. సినిమాలో తమ ఇద్దరి పాత్రల మధ్య ఉండే ఎమోషనల్ బాండింగ్ ఆడియన్స్ ను కదిలిస్తుందని జగపతి ధీమా వ్యక్తం చేశారు.

## ఫేక్ కలెక్షన్ పోస్టర్లకు నో చెప్పిన అర్జున్!



సీనియర్ నటుడు, దర్శకుడు అర్జున్ సర్జా తన నిజాయతీని మరోసారి చాటుకున్నారు. తన తాజా చిత్రం 'సీతా పయనం' కోసం ఫేక్ బాక్సాఫీస్ కలెక్షన్ పోస్టర్లు విడుదల చేయాలన్న ప్రతిపాదనను ఆయన నిక్కచ్చిగా తిరస్కరించారు. అవాస్తవ లెక్కలతో సినిమాకు ప్రచారం కల్పించడం తన నైతిక విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఈ సంఘటనతో సినీ వర్గాలు, నెటిజన్ల నుంచి యాక్షన్ కింగ్ పై ప్రశంసల వర్షం కురుస్తోంది.వివరాల్లోకి వెళితే, అర్జున్ స్వీయ దర్శకత్వంలో, శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై 'సీతా పయనం' చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాలో ఆయన కుమార్తె ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయం కాగా, నిరంజన్ సుధీంద్ర హీరోగా నటించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 14న విడుదలైన ఈ ఎమోషనల్ డ్రామాకు ప్రేక్షకుల నుంచి మంచి టాక్ వచ్చినప్పటికీ, వసూళ్లు మాత్రం సాధారణ స్థాయిలోనే నమోదయ్యాయి.ఈ నేపథ్యంలో, ఒక మార్కెటింగ్ ఏజెన్సీ అర్జున్‌ను సంప్రదించి, సినిమా విడుదలైన కేవలం నాలుగు రోజుల్లోనే రూ.4 కోట్లు వసూలు చేసినట్లు ఒక పోస్టర్‌ను విడుదల చేద్దామని సూచించింది. అయితే, ఈ ప్రతిపాదనను అర్జున్ వెంటనే తిరస్కరించారు. వాస్తవ వసూళ్లకు, ప్రచార లెక్కలకు పొంతన ఉండాలని, అబద్ధాలతో కూడిన ప్రచారానికి తాను అంగీకరించనని ఆయన తేల్చి చెప్పారు.ప్రస్తుతం సినీ పరిశ్రమలో ఫేక్ కలెక్షన్ పోస్టర్ల ట్రెండ్ ఎక్కువైందని భావిస్తున్న తరుణంలో, అర్జున్ తీసుకున్న ఈ నిర్ణయం ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సినిమా విజయం కోసం అబద్ధపు ప్రచారాలు చేసే సంస్కృతికి భిన్నంగా, హైప్ కంటే నిజాయతీకే విలువనిచ్చిన అర్జున్‌ను అందరూ అభినందిస్తున్నారు.

## హీరో విజయ్‌తో రిలేషన్ రూమర్స్.. పరోక్షంగా కౌంటర్ ఇచ్చిన నటి త్రిష!



తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో నటి త్రిష రిలేషన్‌లో ఉన్నారంటూ వస్తున్న వార్తలు కొన్ని రోజులుగా సినీ, రాజకీయ రంగాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. సాధారణంగా తన వ్యక్తిగత విషయాలపై వచ్చే రూమర్లపై స్పందించని త్రిష, తాజాగా సోషల్ మీడియా వేదికగా పరోక్షంగా స్పందించారు. తన పెంపుడు కుక్క ఫొటోను షేర్ చేస్తూ.. "నా వ్యక్తిగత విషయాల్లో తలదూర్చడానికి దీన్ని మాత్రమే అనుమతిస్తాను" అంటూ ఆసక్తికరమైన క్యాప్షన్ పెట్టారు. నేరుగా ఎవరి పేరు ప్రస్తావించకపోయినప్పటికీ, తనపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారికి కౌంటర్‌గానే ఈ పోస్ట్ పెట్టారని అభిమానులు భావిస్తున్నారు.

మరోవైపు, మే నెల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ త్రిష చేసిన "మ్యాజికల్ మే" పోస్ట్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ ఏడాది మే నెలను తలచుకున్నప్పుడల్లా తన ముఖంపై చిరునవ్వు వస్తూనే ఉంటుందని ఆమె పేర్కొన్నారు. మే నెలలోనే త్రిష పుట్టినరోజు ఉండడం, అదే సమయంలో తన ఆప్తమిత్రుడు విజయ్ తమిళనాడు ఎన్నికల్లో ఘన విజయం సాధించి సీఎం కావడం విశేషం. దీనికి తోడు ఆమె నటించిన 'కరుప్పు' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ హిట్‌గా నిలిచి 348 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ వరుస విజయాల వల్లే ఆమె ఈ పోస్ట్ పెట్టారు.


## కృష్ణ ఫ్యాన్స్ ను మెప్పిస్తున్న కుర్రాడి కటౌట్!




తెలుగు ఇండస్ట్రీ ఎప్పటికీ మరిచిపోలేని హీరో కృష్ణ. ఆయన చేసిన సినిమాలే కాదు .. సాహసోపేతమైన నిర్ణయాలు .. ప్రయోగాలు అలా మైలురాళ్లను సెట్ చేసి పెట్టాయి. ఆ ఫ్యామిలీ నుంచి వచ్చిన మహేశ్ బాబు మరో సూపర్ స్టార్ గా తన హవా కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో మహేశ్ బాబు అన్న రమేశ్ బాబు కొడుకు 'జయకృష్ణ' కూడా హీరోగా ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. 'శ్రీనివాస మంగాపురం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. RX 100' సినిమాతో ఒక భారీ హిట్ ఇచ్చిన అజయ్ భూపతి, ఆ తరువాత కూడా తన మార్క్ సినిమాలను ఆడియన్స్ కి పరిచయం చేశాడు. ఆయన దర్శకత్వం వహించిన 'శ్రీనివాస మంగాపురం' సినిమాతో జయకృష్ణ హీరోగా పరిచయమవుతున్నాడు. యాక్షన్ తో కూడిన రొమాంటిక్ లవ్ స్టోరీ ఇది. రీసెంటుగా వదిలిన ఈ సినిమా 'గ్లింప్స్' చూసినవాళ్ల నుంచి జయకృష్ణకి మంచి మార్కులే పడుతున్నాయి. కటౌట్ కరెక్టుగానే ఉందని చెప్పుకుంటున్నారు. సైడ్ నుంచి అచ్చు రమేశ్ బాబులా కనిపిస్తున్న జయకృష్ణ, నటన పరంగా తనదైన ప్రత్యేకతను చాటుకుంటాడేమో చూడాలి. ఈ సినిమాతో రవీనా టాండన్ కూతురు 'రషా థడాని' హీరోయిన్ గా పరిచయమవుతోంది. బాలీవుడ్ బ్యూటీ అనిపించుకున్న రవీనాకి తెలుగులో 'బంగారు బుల్లోడు' .. 'రథసారథి' వంటి హిట్స్ ఉన్నాయి. ఇక ఇప్పటి యూత్ ను అలరించడానికి రషా థడాని సిద్ధమవుతోంది. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమా, జులై 9వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాతో ఈ కొత్త జంట దూసుకుపోతుందేమో చూడాలి.

## గోల్డెన్ డ్రెస్‌లో నేహా శెట్టి మెరుపులు.. 'రాధికా' అందాలకు నెటిజన్లు ఫిదా!

టాలీవుడ్‌లో డీజే టిల్లు సినిమాతో 'రాధికా'గా మెరిసిన నేహా శెట్టి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. తన సహజమైన నాజూకు అందం, మాయచేసే చూపులతో టాలీవుడ్‌లో ఈ ముద్దుగుమ్మ క్రేజీ గుర్తింపు తెచ్చుకుంది. సినిమాలతోనే కాదు, అప్పుడప్పుడు సోషల్ మీడియాలో అదిరిపోయే ఫోటోషూట్స్‌తో నెటిజన్లకు ఫుల్ విజువల్ ట్రీట్ ఇస్తుంటుంది. తాజాగా నేహా షేర్ చేసిన కొన్ని గ్లామరస్ ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఆ ముచ్చట్లేంటో చూసేద్దాం రండి. మెరిసిపోతున్న గోల్డెన్ బ్యూటీ: నేహా శెట్టి తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తే ఎవరైనా సరే వావ్ అనాల్సిందే. ఆమె గోల్డ్ కలర్‌లో మెరిసిపోయే ఒక అదిరిపోయే 'షిమ్మరీ నిట్టెడ్ మ్యాక్సీ డ్రెస్' వేసుకుంది. ఇక ఈ అవుట్‌ఫిట్ ఆమె స్లిమ్ బాడీకి పర్ఫెక్ట్‌గా సెట్ అయింది. ఇక బంగారు వర్ణంలో మెరిసిపోతున్న ఈ డ్రెస్‌లో నేహా ఒక దేవకన్యలా కనిపిస్తోందంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. హాట్ లుక్‌తో అదరగొట్టిన రాధికా: ఈ డ్రెస్ స్టైల్ విషయానికి వస్తే.. డీప్ వీ-నెక్ లైన్ మరియు స్లీవ్‌లెస్ డిజైన్‌తో చాలా బోల్డ్‌గా, స్టైలిష్‌గా ఉంది. ఇక తన పర్ఫెక్ట్ గ్లామర్‌ను ఎలివేట్ చేస్తూ నేహా ఇచ్చిన పోజులు కుర్రాళ్లకు పిచ్చెక్కించేలా ఉన్నాయి. మోడ్రన్ లుక్‌లోనూ తనదైన సహజమైన మెరుపుతో నేహా అందరినీ కట్టిపడేసింది. చూపు తిప్పుకోనివ్వని చిరునవ్వు: నేహా శెట్టి అందానికి ప్రధాన ఆకర్షణ ఆమె ముఖంలో ఉండే పవిత్రమైన చిరునవ్వు,





పదునైన కళ్ళు. ఈ ఫోటోషూట్‌లో కూడా ఆమె తన కళ్లతోనే మ్యాజిక్ చేసింది. ఇక మినిమల్ మేకప్, సింపుల్ హెయిర్ స్టైల్‌తో కేవలం తన కిల్లింగ్ ఎక్స్‌ప్రెషన్స్‌తోనే ఫోటోలకు ప్రాణం పోసింది. అందుకే ఈ ఫోటోలు పెట్టిన కొద్దిసేపట్లోనే లక్షల్లో లైకులు వచ్చాయి. కెరీర్‌లో ఫుల్ జోష్: 'డీజే టిల్లు' బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత నేహా శెట్టికి టాలీవుడ్‌లో వరుస ఆఫర్లు క్యూ కడుతున్నాయి. కేవలం గ్లామర్ రోల్స్ మాత్రమే కాకుండా, నటనకు స్కోప్ ఉన్న పాత్రలను ఎంచుకుంటూ దూసుకుపోతోంది. కమర్షియల్ సినిమాల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న ఈ బ్యూటీ, రాబోయే ప్రాజెక్టులతో మరిన్ని విజయాలు అందుకోవాలని చూస్తోంది. స్టైల్ ఐకాన్‌గా మారుతూ రోజురోజుకూ తన ఫ్యాన్ బేస్‌ను పెంచుకుంటున్న నేహా శెట్టి, ఈ లేటెస్ట్ గోల్డెన్ లుక్‌తో సోషల్ మీడియాను పూర్తిగా తన వైపు తిప్పేసుకుంది. ఇక గ్లామర్, యాక్టింగ్ కలబోసిన ఈ సుందరి భవిష్యత్తులో టాలీవుడ్‌లో మరిన్ని క్రేజీ రికార్డులు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.